## రాజీమార్గమే ఉత్తమం

- జిల్లా జూనియర్ జడ్జి మహ్మద్ ఉమర్



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మహ్మద్‌ఉమర్

మక్తల్ అర్బన్/మక్తల్, నవంబర్ 5: ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీ మార్గంతో కేసులను పరిష్క రించుకోవడమే ఉత్తమమని జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. ఆదివారం మక్తల్ మండలం సంగంబండ, మాగనూర్ మండలం నేరడ్‌గోమ్, వర్కూర్, ఉజ్జెల్లి గ్రామాల్లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వమే ఉచిత న్యాయ సేవలందిస్తుందన్నారు. చిన్న చిన్న తగాదాలతో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగితే ఆర్థిక ఇబ్బందులు తప్పవన్నారు. కక్షిదారులు రాజీ పడడం వల్ల సమయంతోపాటు డబ్బులు ఆదా అవుతాయని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివిధ చట్టలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బాల్యం నుంచే క్రమశిక్షణతో పెంచాలన్నారు. టీనేజీలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మహిళలు వరకట్నం వేధిపులకు గురైతే న్యాయ పరంగా పోరాడాలని సూచించారు. అనంతరం జడ్జిని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ, అసిస్టెంట్ లీగల్ సెల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతిగౌడ్, నాగేశ్వరీ, జిల్లా వ్యవసాయాధికారి జాన్ సుధాకర్, న్యాయవాదులు సూర్యప్రకాశ్, సురేందర్, వలంటీర్ హాజమ్మ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, సర్పంచులు మల్లారెడ్డి, రాజు, అశోక్‌గౌడ్, లక్ష్మమ్మ, ఉపసర్పంచ్ కేశవరెడ్డి, నారాయణ, నర్సింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూర్, నవంబర్ 5: కార్మికశాఖ సేవలను అన్ని రంగాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ కోఆర్డినేటర్ మహ్మద్ అబీబ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో భవన నిర్మాణ కార్మికులకు జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు శిబిరంలో 100 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అబ్దుల్ నయీం, రేష్మాబేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భద్రత బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

- సీఎం కేసీఆర్ సభకు వేలాదిగా తరలిరావాలి
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

మక్తల్‌టౌన్, నవంబర్ 5: తెలంగాణ ప్రజల భవిష్యత్ భద్రతగా ఉండాలంటే బీఆర్‌ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి డా.ఆంజనేయగౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సాధించిన ప్రగతి విప్లవం వల్ల రాష్ట్రంలోని గ్రామాలకు గుండె ధైర్యం వచ్చిందన్నారు. మక్తల్ నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలో భీమా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసుకొని చిట్టెం నర్సిరెడ్డి, భూత్పూర్ రిజర్వాయర్ల నుంచి 2లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలందించాలనే సంకల్పంతో 150పడకల దవాఖాన నిర్మాణానికి గతనెలలోనే భూమిపూజ చేశామన్నారు. నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. సోమవారం మక్తల్ పట్టణంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ లెజెండ్ సీఎం కేసీఆర్ ప్రజలకు గొప్ప సందేశం ఇస్తారన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని గ్రామాల ప్రజలు వేలాదిగా తరలి రావాలన్నారు. ఈ నెల 30న జరిగేఎన్నికల్లో కారుగుర్తుపై ఓటువేసి, భారీమెజార్టీతో మక్తల్ అసెంబ్లీ సీటును కేసీఆర్‌కు కానుకగా ఇద్దామన్నారు. ప్రజా ఆశీర్వాద సభ మక్తల్ పట్టణ సమీపంలో కొత్తగార్లపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో ఉంటుందనిన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు రాములు, మొగులప్ప, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, నాయకులు ఆశిరెడ్డి, చిన్నహన్మంతు, జయానంద్, లక్ష్మీ నారాయణ, మైమూద్, ఆనంద్‌శేఖర్, శేఖర్‌రెడ్డి, సాగర్, ఆనంద్, హుస్సేన్‌పాషా, కర్రెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ ప్రభుత్వాన్నే ఆదరించాలనే..

ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వాన్ని ఆదరించేందుకే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 10వ వార్డుకు చెందిన48 మంది తెలంగాణ మాదిగ రిజర్వేషన్ సమితి (టీఎంఆర్‌పీఎస్ )నాయకులు సోమవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ గడ్డ ప్రజాశ్రేయస్సే తన లక్ష్యమని, నాకంఠంలో స్వాస ఉన్నంత వరకు ప్రజల మధ్యే ఉంటానన్నారు. ఎవరెవరో చెప్పే మాటలకు భయబ్రాంతులకు గురికాకుండా 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, ఆశిరెడ్డి, చిన్న హన్మంతు, సాగర్, నేతాజీ, ఈశ్వర్ యాదవ్, కర్రెం కృష్ణ తదితరులు ఉన్నారు.

### గ్యారెంటీల పేరుతో డ్రామాలు

ఊట్కూర్, నవంబర్ 5: ఓట్ల కోసం గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలాడుతున్నదన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఓబ్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలకు చెందిని 45 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.. ఈ సందర్భంగా ఆమర గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. కారు గుర్తుకు ఓట్లేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఊట్కూర్ మండల వివిధ పార్టీల కార్యకర్తలు

## చిట్టెం రామన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి



అమరచింతలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

ఆత్మకూరు, నవంబర్ 5: నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముఖ్యనాయకులు, బూత్ కమిటీ ప్రతినిధులతో సమావేశమై సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని కోరారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూరు మండలం వీరరాఘవపూర్ గ్రామానికి చెం దిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆదివారం బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, పీఏసీసీఎస్ అధ్యక్షు డు లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరంజని, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రియాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### మక్తల్‌లో...

మక్తల్ అర్బన్,నవంబర్ 5: పట్టణంలోని పలు వార్డుల్లో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో కౌన్సిలర్ అన్వర్, బీఆర్‌ఎస్ మైనార్టీసెల్ టౌన్ అధ్యక్షుడు మజర్, నాయకులు సాగర్, వన్నెకారి శ్రీనివాస్, సాధిక్, రాధిక, మజర్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

### అమరచింతలో..

అమరచింత, నవంబర్ 5: పట్టణంలోని 4, 5వ వార్డు, పాత, కొత్త దళిత వాడల్లో ఆదివారం మున్సిపాల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కౌన్సిలర్లు సింధువిజయ్, లేనిన్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చిట్టెంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్



మక్తల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## సీఎం సభకు యువత తరలిరావాలి

- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్

నర్వ, నవంబర్ 5: మక్తల్ పట్టణంలో సోమవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు యువత భారీ సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ ఆంజనేయగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం నర్వ మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన స్థానిక యువతతో సమావేమయ్యా రు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ సార్థ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ రంగంలో 1 లక్షా 35వేలు ఉద్యోగాల భర్తీ చేయడం తోపాటు మరో 80వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడితే విపక్షాలే అడ్డుపడ్డాయన్నారు. ఆలాగే ప్రైవేటురంగంలో 16 లక్షల ఉద్యోగాలు కల్పించేలా చేసిన ఘనత బీఆర్‌ఎస్ సర్కార్ దేనన్నారు. యువత అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలించాలని కోరారు. . కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ జయరాం శెట్టి, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ డాక్టర్ శంకర్, ఎన్నికల ఇన్‌చార్జి రామకృష్ణ, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయాలి

మాగనూర్, నవంబర్ 5: మక్తల్ పట్టణంలో సోమవారం నిర్వహించనున్న సీఎం ప్రజా అశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల ఆధ్యక్షుడు ఎల్లారెడ్డి అన్నారు. అదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సీఎం కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభ అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.